క్లుప్తంగా

ఇళ్లనిర్మాణాలు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న పీడీ భాస్కర్‌నాయుడు

డోన్: జగనన్న లేఅవుట్లలో గృహనిర్మాణాలను లబ్ధిదారులు ఆగస్టు నెలాఖరుకు పూర్తిచేయాలని జిల్లా హౌసింగ్ శాఖ పీడీ భాస్కర్ నాయుడు సూచించారు. స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో హౌసింగ్ డీఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం గృహనిర్మాణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పీడీ మాట్లాడారు. జగనన్న కాలనీలో 80 శాతం గృహనిర్మాణాలు ఇప్పటి వరకు పూర్తయినట్లు పేర్కొన్నారు. బిల్లులు త్వరితగతిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నందున గృహనిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలన్నారు. గృహనిర్మాణాలకు అవసరమైన స్టీల్, సిమెంట్, ఇసుక గోడౌన్లలో సమృద్ధిగా ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు మున్సిపల్, హౌసింగ్ సచివాలయ అధికారులందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసులు ఏఈలు నాగభూషణం, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న చలం రెడ్డి

బేతంచెర్ల: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ సభ్యులు మూర్తుజావలీ సూచించారు. బేతంచెర్ల ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వలీబాషా, ఉపాధ్యక్షుడు శేక్షన్ ఆధ్వర్యంలో శుక్రవారం కొలుములపల్లె రహదారిలోని ఈద్గా ఆవరణలో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ యువత సమాజ సేవలో పాలు పంచుకొని ఆదర్శ జీవనం గడపాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు సికిందర్, ఖాజా, శేక్షావలి,మాబాషా, ముల్లా సయ్యద్ పాల్గొన్నారు.

వ్యక్తికి గాయాలు

కొలిమిగుండ్ల: స్థానిక ఉన్నత పాఠశాల ఎదురుగా పెట్నికోట రోడ్డులో ఉన్న కల్వర్టుపై ఉన్న ఓవ్యక్తిని శుక్రవారం విద్యార్థి బస్సు ఢీకొనడంతో గాయాలయ్యాయి. పెట్నికోటకు చెందిన కంబగిరి ఊరికి వెళ్లేందుకు కల్వర్టుపై కూర్చున్నాడు. అదే సమయంలో బనగానపల్లెకు చెందిన విద్యార్థి బస్సు విద్యార్థులను తీసుకొని పెట్నికోటకు వెళ్లే క్రమంలో మలుపు వద్ద అదుపు తప్పి కల్వర్టుపై ఉన్న కంబగిరిని ఢీకొంది. క్షతగాత్రుడిని చికిత్స కోసం కుటుంబ సభ్యులు 108 వాహనంలో తాడిపత్రి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు.

సంక్షేమ, అభివృద్ధికి ప్రాధాన్యం

డోన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం , అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుందని మున్సిపల్ వైస్‌చైర్మన్ జాకీర్‌హుసేన్ అన్నారు. స్థానిక 1వ వార్డులోని క్రిష్ణమూర్తి నగర్‌లో శుక్రవారం ఓటు విలువ ఒక మార్పు అనే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి డోన్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటి వరకు 2,200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు పోస్టుప్రసాద్, కౌన్సిలర్లు ఆర్ట్ రమణ, మహేశ్వరరెడ్డి, 2, 3వ వార్డు ఇన్‌చార్జ్‌లు కుళ్లాయప్ప, వంశీ, సచివాలయాల కన్వీనర్లు వెంకటస్వామి, రంగస్వామి, మేడా రఘు, డీలర్ క్రిష్ణ పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి

కొలిమిగుండ్ల: ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని డాక్టర్లు సతీష్‌కుమార్,పణిప్రసాద్ సూచించారు. శుక్రవారం కొలిమిగుండ్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్ట్రాటెక్ సిమెంట్ ఆధ్వర్యంలో హెచ్ఎం బాలసుబ్బారెడ్డి అధ్యక్షతన ఫస్ట్ ఎయిడ్ ట్రెనింగ్, సీపీఆర్ శిక్షణపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఛాతీలో నొప్పి రాగానే భయాందళనకు గురై గుండె పోటు వచ్చిందని భయపడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఛాతీలో నొప్పి లక్షణాలు కనిపించగానే వైద్యులను సంప్రదించాలన్నారు. గుండె పోటు లక్షణాలు కనిపించగానే సీపీఆర్ ఎలా చేయాలనే వాటిపై విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చేసి చూపించారు.

సేవలకు సత్కారం

డోన్ టౌన్ :పాత బస్టాండ్ సమీపంలో చిన్నపాటి హోటల్ పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న శేగు బ్రహ్మయ్య ఎవ్వరైనా శివైక్యం చెందారని తెలిస్తే వెంటనే హోటల్ మూసివేసి వెళ్లాడు. బాధలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించి తుదపరి కార్యక్రమాలను దగ్గర ఉండి చూసుకుంటాడు. ఈయన సేవలను గుర్తించిన ఆవోపా నాయకులు శుక్రవారం శేగు బ్రహ్మయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సేవలను కొనియడుతూ పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆవోపా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు మాకం క్రిష్ణకిషోర్, జొన్నలగడ్డ శ్రీనివాసులు, సభ్యులు భూషణం తదితరులు పాల్గొన్నారు.

కండ్ల 'కలక'లం

- వేగంగా విస్తరిస్తున్న వైరస్
- రోగులతో కిటకిటలాడుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు



ప్రభుత్వ కంటివైద్యశాలలో చికిత్స కోసం వేచివున్న రోగులు (ఫైల్)

డోన్ : కండ్ల కలక... కలకలం సృష్టిస్తుంది. దాదాపు పదిరోజులుగా వైరస్ విజింభిస్తుంది. దీంతో ప్రజలు భయాందోళనకు గురువుతున్నారు. ప్రభుత్వాసుపత్రితోపాటు ప్రైవేట్ హాస్పిటళ్లకు బాధితులు క్యూకడుతున్నారు. ప్రత్యేకించి పట్టణంలో కండ్లకలక వైరస్ వేగంగా విస్తరిస్తుంది. చిన్న, పెద్ద తేడా లేకుండా సోకుతుంది. కళ్లు ఎర్రబడి తదేకంగా నీరు కారుతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. మొదట తెల్లగుడ్డకు వైరస్ సోకి ఎర్రబడటం , తర్వాత నల్లగుడ్డు, కళ్లు ఎరుపెక్కుతుంది. దీంతో బాధితులు ఎక్కువగా భయపడుతున్నారు. ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. స్థానిక కొత్తపేటలోని ఒక ప్రముఖ హోటల్ వర్కర్లతో పాటు యజమానులకు కంటికి వైరస్(కళ్లకలక) సోకింది. దీంతో యాజమాని ముందు జాగ్రత్తగా వారం రోజుల పాటు హోటల్‌ను మూసివేయించారు. అదేవిధంగా విద్యార్థులకు ఈ వైరస్ సోకింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. కండ్లకలక సోకిన విద్యార్థులను వెంటనే ఇళ్లకు పంపుతూ జాగ్రత్తలు పాటిస్తున్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రికి కండ్లకలక బాధితులు రోజుకు యాభైమందికిపైగా వస్తున్నారని వైద్యుల సమాచారం. కండ్ల కలకం సీజనల్ వ్యాధి... ఆందోళన చెందాల్సిన అవసరం లేదని...అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రభుత్వాసుపత్రిలో మందులు పుష్కలంగా ఉన్నాయని చెతున్నారు.

కండ్ల కలక నివారణ చర్యలు ఇలా....

- కండ్ల కలకం సోకిన వ్యక్తులు వైద్యులను సంప్రదించాలి... సొంత వైద్యం చేయరాదు
- భౌతిక దూరం పాటించాలి
- కళ్లను చేతితో తాకకూడదు.. నలప కూడదు
- తడి వస్త్రం లేదా... దూదితో శుభ్రం చేసుకోవాలి
- రోజుకు ఆరసార్లు సబ్బుతో కళ్లను శుభ్రం చేయాలి
- సబ్బు రసాయనాలు కంటిలో పడకుండా జాగ్రత్త తీసుకోవాలి
- బాధితులు ఉపయోగించే సబ్బు, టవల్, దుప్పట్లు, దిండ్లు తదతరాలు ఇతరుల వాడకూడదు



- తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే కళ్లను పూర్తిగా కప్పే అద్దాలను వాడాలి

ఆందోళన చెందొద్దు...



కండ్ల కలకపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అప్రమత్తంగా ఉంటే చాలు. సొంత వైద్యం చేసుకోకుండా వైద్యుల ను సంప్రదించాలి. ప్రభుత్వాసుపత్రిలో మందులు ఉన్నాయి. ఉచితంగా డ్రాప్స్ అందజేస్తున్నాం. ఆసుపత్రికి వచ్చిన రోగులకు చికిత్సతోపాటు పాటించాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం.

– డాక్టర్ సావిత్రి, కంటివైద్య నిపుణురాలు, ప్రభుత్వాసుపత్రి, డోన్.

సమస్యలు పరిష్కరించాలి

బనగానపల్లెరూరల్: ఏపీ గ్రామ అండ్ వార్డు సచివాలయ మహిళా పోలీసు వెల్ఫేర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ సభ్యురాలు విజయలక్ష్మీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఆన్‌లైన్‌కు సంబంధించిన సర్వీస్‌లను మహిళా పోలీసుల ద్వారానే అందించే విధంగా లాగిన్లను కల్పించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితర సేవలను నిర్వహించేలా గుర్తింపునివ్వాలని విజయలక్ష్మీ కోరారు. కార్యక్రమంలో మహిళా పోలీసులు మాధవిలత, గౌసియా, బాలమ్మ పాల్గొన్నారు.

బహిరంగ మల విసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

కోవెలకుంట్ల: బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీఓ రాధిక, మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 కార్యక్రమాన్ని పురష్కరించుకుని పట్టణంలోని ఐదు గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఈఓ గోపినాథ్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఆరు నెలలకు సోషల్ అడిట్



ప్రజా వేదిక సభలో మాట్లాడుతున్న డ్వామా పీడీ రామచంద్రారెడ్డి

బనగానపల్లెరూరల్: ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టిన పనులపై ప్రతి ఆరు నెలకోమారు తప్పనిసరిగా సోషల్ ఆడిట్ చేపడుతామని డ్వామా పీడీ రామచంద్రారెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మండలంలో ఎన్ఆర్‌జీఎస్ పథకం కింద 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి 31వ వరకు జరిగిన అభివృద్ధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక గ్రామ సభ ఎంపీడీఓ శివ రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మండలంలో మొత్తం 826 పనులకుగాను రూ. 8,21,85,424 కోట్లు నిధులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ పనులపై అన్ని గ్రామ పంచాయతీల్లో సామాజిక తనిఖీ బృందం సోషల్ అడిట్ నిర్వహించిందన్నారు. గతంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక ద్వారా విధించిన రికవరీ మొత్తం రూ.2.70 లక్షలు చెల్లించాల్సి ఉందని, ఈ నెల చివరిలోపు చెల్లించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొత్తం పనులకుగాను రూ.85,087 ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది నుంచి రికవరీ విధించామన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మరో రూ.1.13లక్షలు డ్రా చేశారని, అయితే ఫీల్డ్‌లో మొక్కలు లేకపోవడంతో రెండువారాల్లో రోజుల్లో మొక్కలు నాటించాలని ఆదేశించినట్లు ఎన్ఆర్‌జీఎస్ విజిలెన్స్ అధికారి బాలాజీనాయక్ తెలిపారు. కార్యక్రమంలో డ్వామా జోన్ క్లస్టర్ ఏపీడీ శ్రీవిద్యా, ఏపీఓ హరికృష్ణ, పీఆర్ ఏఈ రమణ, హౌసింగ్ ఏఈ నాగరాజు, మండల ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

రైతులు వ్యయప్రయాసలు తగ్గించుకోవాలి



మినీ బాట్ పనితీరును వివరిస్తున్న కంపెనీ నిర్వాహకులు

ప్యాపిలి: రైతులు పంటల సాగు చేసే సమయంలో వ్యయప్రయాసలు తగ్గించే మార్గాలను అన్వేషించాలని జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీ ఐబీసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. పట్టణ సమీపంలో వైఎస్సార్ సీపీ నాయకులు రాజా మురళీకృష్ణకు చెందిన మామిడి తోటలో ఫార్మ్ రోబో కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు మినీ బాట్ నిర్వహణపై అవగాహన కల్పించారు. పొలంలో గుంటక, దంతె పట్టడం, బూమ్ స్ప్రేయింగ్, పలు బరువైన వస్తువులు తరలించడం, మిస్ట్ స్ప్రెయింగ్ , టిల్లరింగ్ వంటి పనులు సులువుగా చేసుకోవచ్చని కంపెనీ ఎండీ రాధాకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, వ్యవసాయాధికారి రాజేశ్, కర్నూలు కిసాన్ అగ్రో ప్రొడక్ట్స్ ఎండీ అమర్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు బోరెడ్డి కృష్ణారెడ్డి, బోరెడి రఘు, గండికోట రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

ప్యాపిలి: పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ లక్ష్మీదేవి అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో స్వచ్ఛ్ సర్వేక్షణ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ఉండాలంటే ముందుగా పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బాలకృష్ణుడు, ఈఓ శివ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దిశ యాప్ రక్షణ కవచం

- డీఎస్పీ శ్రీనివాసరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

డోన్ టౌన్ : మహిళలు, విద్యార్థినులకు దిశ యాప్ రక్షణ కవచమని, ఆపద సమయాల్లో సద్వినియోగం చేసుకోవాలని డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి సూచించారు. షీ టీమ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంపై అమ్మాయిలు అవగాహన పెంచుకోవాలని, స్థితిగతులను అర్థం చేసుకోకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కౌమార దశలో కొందరు ఇతరుల మాటలకు ఆకర్షితులై తమ జీవితాలను, చదువులను విస్మరిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు చెప్పిన మాటలు విని మంచిగా చదువుకోని ఉద్యోగాలు సాధించుకొని లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కళాశాలకు వచ్చి వెళ్లే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను, ఆకతాయి చేష్టలను ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారు ఎంతటి వారైన సహించేది లేదని, పోలీసులు అండగా ఉంటారన్నారు. ఈవ్ టీజింగ్‌పై షీ టీం సభ్యులకు, లేదా 100 సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ఆన్‌లైన్, సైబర్ క్రైం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరెస్పాడెంట్ చంద్రకళారెడ్డి,షీ టీం మహిళా పోలీసు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన సక్రమంగా చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకట రెడ్డి

బేతంచెర్ల: బీఎల్ఓలు, సూపర్ వైజర్లు తమకు కేటాయించిన బూత్‌ల పరిధిలోని ఓటర్ల జాబితా పరిశీలన సక్రమంగా చేపట్టాలని, బాధ్యతగా పనిచేయాలని ఆర్డీఓ, డోన్ నియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోల్ అధికారి వెంకటరెడ్డి ఆదేశించారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, డీటీ సత్యదీప్, ఎన్నికల ఇన్‌చార్జ్ డీటీ దేవనాథ్ ఆధ్వర్యంలో బీఎల్ఓలు, సూపర్ వైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆర్డీఓ మాట్లా డారు. ఓటర్ జాబితా వెరిఫికేన్ ఈనెల 21 వరకు కొనసాగుతుందన్నారు. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి కొత్త ఓటర్ నమోదు, తొలగింపు, సవరణలు ప్రజల అభిప్రాయాల మేరకు చేపట్టాలని వివరించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటు నమోదు, ఈవీఎంల ద్వారా ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఓటర్లజాబితా పరిశీలనలో భాగస్వాములు కావాలి

సంజామల: ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన ఓటరు జాబితా పరిశీలనలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు భాగస్వాములు కావాలని తహసీల్దార్ మల్లికార్జునరావు సూచించారు. తహసీల్దార్ కార్యా ల యంలో శుక్రవారం రాజకీయ పార్టీల నాయకు లు, బీఎల్ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితలో తప్పులు లేకుండా ఉంటే ఎన్నికల సమయంలో ఎలాంటి ఘర్షణలు, అల్లర్లు తలేత్తె అవకాశం ఉండదన్నారు. బూత్‌లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారని, ప్రతిఒక్కరూ సహకారం అందజేయాలని కోరారు.

ఓటర్ల సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

కోవెలకుంట్ల: గ్రామాల్లో ఓటర్ల జాబితా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ పుష్పకుమారి సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బూత్ లెవల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు కొత్తగా ఓటు నమోదుతోపాటు ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, సవరణలు చేసుకునేందుకు అవకాశం ఉందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ ఇమ్రాన్, వీఆర్ఓలు పాల్గొన్నారు.

అజ్ఞానులు.. టీడీపీ నాయకులు



మాట్లాడుతున్న రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు

డోన్: చెరువులు, కరకట్టలు సాగు నీటి అవసరాల గురించి కనీస అవగాహన లేని అజ్ఞానులు తెలగుదేశం నాయకులు అని రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు డోన్ నియోజక వర్గంలోని కొన్ని చెరువులను టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి గురువారం సందర్శించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, మంత్రి బుగ్గనపై చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు .

మాజీ ఉప ముఖ్యమంత్రిని అబాసుపాలు చేసేందుకే

నియోజక వర్గ టీడీపీ టికెట్ కేఈ కుటుంబసభ్యులకు ఎక్కడ దక్కుతుందోననే భయంతో మాజీ ఉప ముఖ్యమంత్రి కృష్ణమూర్తిని ప్రజల్లో చులకన చేసేందుకే సుబ్బారెడ్డి ప్రయత్నిస్తున్నారని శ్రీరాములు అన్నారు. హంద్రీనీవా కాలువ నుంచి నియోజక వర్గంలోని 65 చెరువులను గత టీడీపి ప్రభుత్వ హయాంలో నీటితో నింపలేక పోయారనే వాస్తవాన్ని సుబ్బారెడ్డి అంగీకరిస్తూ ఇందుకు కారణం కేయీ కృష్ణమూర్తి అనేవిధంగా అపవాదు నెట్టుతున్నారన్నారు.

కరకట్టపై అవగాహన లోపం

మొత్తం 65 చెరువులతో పాటు మరో 7 చెరువులకు కరకట్టలను నిర్మించడంపై సుబ్బారెడ్డి చేసిన వాఖ్యలు ఆయన అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. చెరువుల నీటినిల్వ సామర్థ్యం పెంపు, ఆయకట్టు సాగును అధికం చేసేందుకే కరకట్టలు నిర్మిస్తారనే ఇంగిత జ్ఞానం ఆయనకు లేదన్నారు. టీడీపి నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే డోన్ అభివృద్ధిపై తమతో చర్చకు రావాలని శ్రీరాములు సవాలు చేశారు. రూ. 2,500 కోట్లతో విద్య, వైద్య, టూరిజం, సాగు, తాగునీటి వసతులు కల్పిస్తూ అన్ని రంగాల్లో డోన్‌ను అగ్ర స్థానంలో నిలిపిన ఘనత సీఎంతో పాటు మంత్రి బుగ్గనకే దక్కుతుందన్నారు. టీడీపి నాయకులు సమయం , తేదీ నిర్ణయించి చర్చలకు రావాలని మరోసారి వైఎస్సార్ సీపీ ప్రజా ప్రతినిధులు సవాలు విసిరారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిలర్లు దినేష్ గౌడ్, వెంకటరాముడు, వైఎస్సార్ సీపీ నాయకులు నాగభూషణం రెడ్డి, దొర పల్లె చిరంజీవి, తిమ్మాపురం సర్పంచ్ సుంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

యువకుడిపై దాడి

కోవెలకుంట్ల: పట్టణంలోని సంతపేటకు చెందిన ఓ యువకుడిపై శుక్రవారం రాత్రి ఇరువురు వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. స్థానికుల సమాచారం మేరకు.. కాలనీకి చెందిన చాంద్‌బాషాపై ఇదే కాలనీకి చెందిన ఇద్దరు వ్యక్తులు కట్టెలు, రాళ్లతో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రాథమిక చికిత్స అనంతరం నంద్యాలకు తరలించారు. దాడి ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

కోలుకోలేక వ్యక్తి మృతి

బేతంచెర్ల: వెల్దుర్తి మండలం చెరుకుల పాడు గ్రామానికి చెందిన షేక్ బాషాను(34) ఈనెల 2వ తేదిన బేతంచెర్ల పట్టణంలోని కొత్తబస్టాండు నీళ్ల ట్యాంకు వద్ద పాముకాటేసింది. కర్నూలుకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మరణించాడు. మృతుని అన్న షేక్ బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ షేక్షావలీ తెలిపారు.

దోపిడీకి యత్నించిన అల్లరిమూకలు

డోన్ టౌన్ : పట్టణంలోని తారకరామనగర్‌కు చెందిన సతీష్‌కుమార్ కూమారుడు ఆనంద్‌పై ఇద్దరు యువకులు దారికాచి దోపిడీకి యత్నించారు. ఆనంద్ తన అన్నకు డబ్బులు యివ్వడానికి వెళ్తుండగా ఒక ప్రవేట్ పాఠశాల సమీపంలో ఇద్దరు యువకులు ఆటకాయించి కొడి కత్తితో దాడి చేశారు. భయంతో వారి నుంచి తప్పించుకున్నారు. స్వల్పగాయాలైన ఆనంద్‌ను స్థానికులు, బంధువులు డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్టణ పోలీసులు సీసీ పుటేజీల ఆధారంగా ఇద్దరు అనుమానిత యువకులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

బేతంచెర్ల : మండల పరిధిలోని రహిమానుపురం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ ప్రమీలమ్మ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవడమే కాకుండా వైద్యులు సూచనలు పాటించాలన్నారు.

కోవెలకుంట్ల: పౌష్టికాహారంతో తల్లి, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వల్లంపాడు గ్రామ సర్పంచ్ ఓబుళపతిరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా, శిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రతి నెలా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గార్లపాటి జగదీశ్వరరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ దామోదర్, ఏఎన్ఎం అనిత, అంగన్‌వాడీ కార్యకర్త సరోజాదేవి, ఆశావర్కర్ దస్తగిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

బేతంచెర్ల: పట్టణంలో శుక్రవారం డోన్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ వాహనాల తనిఖీ నిర్వహించారు. అధికలోడు, ట్యాక్సు చెల్లించని ఆరు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి రూ.1.65 జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



ఉద్యోగుల సమస్యలను ఆన్‌లైన్ చేస్తున్న దృశ్యం

డోన్ టౌన్: రైల్వేద్యోగులు,రిటైర్డు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం కృషి చేస్తుందని గుంతకల్ డివిజన్ సీనియర్ డివిజనల్ పబ్లిక్ రిలేషన్‌షిప్ అధికారి జేఎస్. చౌహాన్ అన్నారు. శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్‌లో గ్రీవెన్స్ క్యాంప్ నిర్వహించి ఉద్యోగుల సమస్యలను ఆన్‌లైన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కార నిమిత్తం గుంతకల్‌కు రావాల్సిన నేపథ్యంలో వారి ఇబ్బందులను గుర్తించి స్థానిక రైల్వేస్టేషన్‌లోనే గ్రీవెన్స్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ఆన్‌లైన ద్వారా పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుంతకల్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, డోన్ స్టేషన్ సూపరిడెంట్ శ్రీనివాసులు, ఆఫీసు సూపరిడెంట్‌లు సంపత్‌కుమార్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణకు లైసెన్సు తప్పనిసరి



చిగుర్‌మాను వద్ద నర్సరీలో నారును పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారిణి

ప్యాపిలి: నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని ఉద్యానశాఖ అధికారిణి కళ్యాణి అన్నారు. మండల పరిధిలోని చిగుర్‌మాన్ సర్కిల్ వద్ద ఉన్న నర్సరీలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు చీడపీడలేని నాణ్యమైన నార అందించాలన్నారు. రైతులు చేసిన ప్రతి కొనుగోలుకు రసీదులు ఇవ్వాలన్నారు. అధిక ధరలకు విక్రయించినా, నాసిరకం నారును విక్రయించినా నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

క్షయ, కుష్టు కేసుల పరిశీలన

ప్యాపిలి: స్థానిక పీహెచ్‌సీలో నమోదైన క్షయ, కుష్టు వ్యాధి కేసలను జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి శారదాబాయి శుక్రవారం పరిశీలించారు. కొత్తగా నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షయవ్యాధితో బాధ పడుతున్న వారిని గుర్తించి వారికి పీహెచ్‌సీలో అవసరమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. వ్యాధి పూర్తిగా నయమయ్యే వరకు రోగులకు మందులు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు వాణిశ్రీ, నితీష్, ఏపీఎంఓ రామచంద్రారెడ్డి, కమ్యూనిటీ అధికారిణి విజయకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

డోన్ : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న 19 సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. ఎంపీడీఓ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన విద్య, వైద్య అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్లల కడుపులో నులిపురుగులను సమూలంగా నిర్మూలించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండగలుగుతారని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం నులిపురుగుల పట్ల అవగాహన కల్పించే క్యాలెండర్‌తో పాటు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. సమావేశంలో చిన్నమల్కాపురం, కొత్తబురుజు ప్రాథమిక కేంద్రాల వైద్యులు డాక్టర్ అఖిల్, డాక్టర్ రాంభూపాల్, ఈఓఆర్డీ వరప్రసాద్, పీఆర్ఏఈ నారాయణ, ఎంఈఓ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నులిపురుగుల పట్ల అవగాహన కల్పించే క్యాలెండర్‌తో పాటు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.

సేంద్రియ ఎరువులు వాడాలి

బేతంచెర్ల: మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడవద్దని, పెట్టుబడి తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించడానికి రైతులు సేంద్రియ ఎరువులు వాడాలని నంద్యాల జిల్లా ఎరువాక ప్రిన్సిపల్ సెంటిస్టు రామకృష్ణారావు, నంద్యాల వనరుల కేంద్రం ఏడీఏ సరళమ్మ, ఆత్మ బీటీఎం ఉమా మహేశ్వరి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గోరుమానుకొండ ఆర్బీకేలో జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశానికి వారు హాజరయ్యారు. అనంతరం గ్రామంలో సాగవుతున్న కంది, టమోట, పత్తి పంటలను పరిశీలించి జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సురేష్ పాల్గొన్నారు.

ఉత్తమ సహకార సంఘం 'భానుముక్కల'



మంత్రి కాకానిగోవర్ధన్‌రెడ్డి నుంచి సీల్డ్, ప్రశంసా పత్రం అందుకుంటున్న నీలిశ్రీనివాసులు, సీఈఓ

బనగానపల్లె: ఉమ్మడి కర్నూలు జిల్లాలో బనగానపల్లె మండలంలోని భానుముక్కల సహకార సంఘం ఉత్తమ సంఘంగా ఎంపికైంది. ఈ మేరకు శుక్రవారం విజయవాడలో జరిగిన స్టేట్ కో ఆపరేటివ్ బ్యాంకు 60 సంవత్సరాల వారోత్సవాల్లో భానుముక్కల సహకార సంఘం చైర్మన్ నీలిశ్రీనివాసులు, సీఈఓ మునాఫ్ మంత్రి కాకానిగోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా సీల్డ్‌తో పాటు ప్రశంసా పత్రం, రూ.50వేల ప్రోత్సాహకం అందుకున్నారు. వ్యవసాయ రుణాల మంజూరు. రుణాల వసూళ్లు, బంగారం తాకట్టుపై రుణ సౌకర్యం కల్పించడంలో ఉత్తమ అవార్డు లభించిందని, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో సొసైటీ అభివృద్ధి చెందినట్లు నీలి శ్రీనివాసులు తెలిపారు.